విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 29, జనవరి 2025

ఉత్పత్తి మైలురాయికి చేరిన అరుణ్ ఐస్ క్రీమ్స్

విశాలాంధ్ర/అనంతపురం: హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగ దారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అదునాతన పరికరాలను కలిగి ఉందన్నారు. హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.జి.చంద్రమోగన్ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగామన్నారు.

బోసిపోయిన మున్సిపల్ సాధారణ సమావేశం..

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్ : స్థానిక పురపాలక సంఘం సాధారణ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప అధ్యక్షత నిర్వహించారు. ఉదయం ప్రారంభం కావాల్సిన సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది. అయితే ఇద్దరు వైస్ చైర్మన్లతో పాటు 16 మంది కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో సమావేశం బోసిపోయింది. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పలు సమస్యలపై సమాధానం వెల్లడించారు. అయితే వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వలీ భాష, శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ చైర్ పర్సన్ ఏకపక్ష నిర్ణయాల వల్ల చాలామంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు కావలసిన వార్డ్ కౌన్సిలర్ల వార్డులకే అభివృద్ధి పనులు కల్పిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏ ఒక్క అంశాన్ని కూడా కౌన్సిలర్లకు తెలియకుండా ఇంటి నుండే అజెండాను ఎలా తయారు చేస్తారని ప్రశ్నించారు. వార్డుల్లో గెలిచి అభివృద్ధి పనులపై ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.పోరం లేకపోయిన ప్పటికీ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం దారుణం అన్నారు. ఈ వ్యవహారంపై అవిశ్వాస తీర్మానం పెట్టనున్నట్లు పేర్కొన్నారు.

హెల్మెట్ ధరించండి : ఎస్సై

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రమని.. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ఇటుకలపల్లి ఎస్సై విజయకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఇటుకలపల్లి పోలీసుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై విజయకుమార్ మాట్లాడుతూ .. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతూ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడప రాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ మంచిది కాదన్నారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు గాలికి..

విశాలాంధ్ర–నార్పల : సూపర్ సిక్స్ పథకాలను ముఖ్య మంత్రి చంద్రబాబు గాలికి వదిలేసారని వైసీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగవారం ఆయన మాట్లాడుతూ ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ ప్రజలకిచ్చిన హామీల అమలులో చంద్రబాబు విఫలమయ్యాడని, ఏపీ అప్పుల్లో ఉందంటూ చంద్రబాబు ఏ పథకమూ ఇవ్వలేమని చేతులెత్తేశాడని మండిపడ్డాడు. 2019లో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు అప్పు ఉండేది. పార్టీ ప్రాంతం లేకుండా జగన్ సమస్యను మాత్రమే చూసారు... కోవిడ్ సమయంలో కూడా మ్యానిఫెస్టోలో ఇచ్చిన పథకాలన్నీ ఇచ్చాడని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన సంక్షేమ పథకాల కోత పన్నుల మోతగా ఉంది. 40ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబుని చూసి పారిశ్రామిక వేత్తలు ఎందుకు రాలేదు.

సూక్ష్మపోషకాలను వాడండి..

విశాలాంధ్ర–ఉరవకొండ: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం ఆమిద్యాల,మూలగిరిపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో వేరుశనగ పంట పొలాలను వ్యవసాయ అధికారి శుభకర పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి దానికి విరుగుడుగా ఫార్ములా–4 ను పిచికారి చేసుకోవాలని, ఆకుమచ్చ తెగులు లద్దె పురుగుల నివారణకు మాన్కోజెబ్‌ను, లద్దె పురుగు నివారణకు క్లోరిఫైరీఫాస్, నోవాల్యూరాన్ల పిచికారి చేయాలన్నారు. ఎకరాకు 200 కేజీల జిప్సంను చల్లుకోవాలని తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా మసూద్ స్వామి ఉరుసు

విశాలాంధ్ర–శింగనమల : మండల కేంద్రంలో వెలసిన మసూద్ స్వామి ఉరుసు మహోత్సవం ముజావర్లు గ్రామ పెద్దలు, మంగళవారం ఘనంగా నిర్వహించారు, గంధం, ఉరుసు మహోత్సవం మూడు రోజులపాటు జరిగే ఉరుసు మహోత్సవాన్ని తిలకించేందుకు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొలిచిన భక్తుల కోర్కెలు తీర్చి కొంగుబంగారమై నిలిచిన మసూద్ స్వామిని హిందూ ముస్లిం సోదరులందరూ ఐకమత్యంతో ఉరుసు మహోత్సవాన్ని నిర్వహిస్తారు, ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

105 ధాన్యం బస్తాలు లాగిన ఒంటెద్దు..

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: కాడెద్దుల సేద్యం కనుమరుగవుతోంది.. మెడి పట్టి రైతు మాయమవుతున్నాడు ఇలాంటి తరనంలో బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో వ రుణ్ అనే రైతు తన ఒంటెద్దుతో ఐదు ఎడ్లబండ్ల బండి యనకుల బండి కట్టి ఒంటెద్దుతో 7 టన్నులు బరువు ఉన్న105 జొన్న మూటలు బస్తాలను రెండు కిలోమీటర్ వరకు లాగించి ఔరా అనిపించాడు.. తన ఒంటెద్దుకు జతగ కాడి మా నకు ఒకపక్క మనసులను పెట్టి 105 జొన్న మూట బస్తాలను వేసుకొని వచ్చాడు. దీన్ని చూసేందుకు ఊరంతా వచ్చారు. ఎద్దు కూడా ఏమాత్రం అలస లేకుండా బండి లాగింది.. రైతు చేసిన ఈ సాహసాన్ని గ్రామస్తులు జీవి నాగేంద్ర, రాయచూర్ నర్మస్ వలి, పతన్న, వంశీ ,వన్నూరు స్వామి, మంజు, గౌస్, రాజేష్, రవి ,అరవింద్, జీడిపల్లి హేమంత్ అభినందించారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర–గుత్తి : అదనపు సిడిపిఓ నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం గుత్తి, పామిడి, గుంతకల్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ హాజరయ్యారు. పిడి వనజ అక్కమ్మ, అడిషనల్ సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలు తక్కువ బరువుగల వారిని గుర్తించి పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు కిట్లు పంపిణీ చేశారు. సూపర్వైజర్లు గుత్తి గౌరి,జక్కలచెరువు, బేతాపల్లి షాహిద, రామలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అండతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

▸ రెవెన్యూ అధికారులను బెదిరిస్తున్న అక్రమార్కులు

విశాలాంధ్ర–శింగనమల: మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కొందరు నాయకులు ఎమ్మెల్యే అండతో ఇసుక అక్రమ తవ్వకాలు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. రాచేపల్లి గ్రామంలో ప్రభుత్వం సీజ్ చేసిన ఇసుక దంపును అక్రమంగా తరలిస్తున్నాడు. అక్రమార్కులకు అధికారులు, అధికార పార్టీ నాయకుల అండదండలున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తు రెవిన్యూ అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణి అనుచరుడు.. బెదిరిం చాడు. అక్రమ ఇసుక రవాణా కుదరదన్న అధికారుల మీద ఫైర్ అయిన ఆడియో హల్‌చల్ చేస్తోంది, నేను ఎమ్మెల్యే అనుచరుడిని నేను ఇసుక తరలిస్తాను.. ఎమ్మెల్యే అంటే మీకు లెక్క లేదా? అంటూ అధికారి మీద చాలెంజ్ చేశాడు.. నేను రాత్రి ఇసుక తరలిస్తాను.నేను దొంగతనం చేయలేదు. నేను పార్టీ కోసం 35 సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడ్డాను.. నా ఆస్తి అంతా తాకట్టు పెట్టుకున్నాను. నేను ఇసుక ధైర్యంగా తరలిస్తాను. మీరు మా జోలికి రాకండి.. అంటూ హూంకరించాడు. కాగా సదరు ఎమ్మెల్యే అనుచరుడు అధికారిపై మాట్లాడిన కాల్ రికార్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాచపల్లిలో రెవెన్యూ అధికా రులు సీజ్ చేసిన ఇసుక దంపును, టీడీపీ నాయకుడు అక్రమంగా తరలిస్తూ రెవిన్యూ సిబ్బందిని దుర్భాషలాడి, నీవు రికార్డింగ్ చేసుకున్నంత మాత్రాన ఏమి చేసుకోలేవ్ అంటూ ఫైర్ అయ్యాడు, ఇసుక అక్రమ అమ్మకాలు ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుందని కూటమి నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే మాఫీయా ఆగడాలు పెరిగి సామాన్యులపై దాడులు చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును చంద్రబాబు వ్యతిరేకించాలి...

సిపిఐ మైనారిటీ వింగ్ "ఇన్సాఫ్" నగర సమితి ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్

విశాలాంధ్ర–అనంతపురం: వక్ఫ్ సవరణ బిల్లును చంద్రబాబు వ్యతిరేకించాలని సీపీఐ మైనారిటీ వింగ్ "ఇన్సాఫ్" నగర సమితి ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ డిమాండ్ చేశారు. సిపిఐ మైనారిటీ వింగ్ "ఇన్సాఫ్" నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. మైనారిటీ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం కల్పించటం విచారకరమన్నారు . జేపీసీలోని ఎంపీలు మొత్తంగా 44 సవరణలు సూచించగా అందులో 14 సవరణలను అంగీకరించిన కమిటీ.. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేసిందన్నారు. అధికార కూటమి ఎంపీలు సూచించిన సవరణలు మాత్రమే ఆమోదం పొందిందన్నారు. ప్రతిపక్ష ఎంపీలు సూచించిన సవరణలను తిరస్కరించడం జరిగిందన్నారు. విపక్ష నేతల తీవ్ర విమర్శలు పరిగణలోకి తీసుకోకపోవటం అన్యాయం అని తెలిపారు. ప్రతిపాదిత బిల్లు ప్రజాస్వామ్యానికె ప్రమాదకరమన్నారు. ఓటర్లను మత ప్రాతిపదికన విభజించేలా దీన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లులో చాలా ప్రమాదకరమైన సవరణలు ఉన్నాయని అన్నారు. వక్ఫ్ బోర్డు ఉమ్మడి జాబితాలో ఉన్నందున రాష్ట్రాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.కేరళ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే బిల్లును వ్యతిరేకించిన విషయం తెలిసిన విషయమే అన్నారు. ప్రతిపక్ష ఎంపీలు జేపీసీని విమర్శిస్తున్నా కూడా జగదాంబికా పాల్ ప్రజాస్వామ్య ప్రక్రియను అణగదొక్కారని ఆరోపించారు. ఆయన నియంతృత్వ ధోరణి వల్ల మైనారిటీలు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అన్నారు. మైనారిటీలకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని మాట ఇచ్చిన చంద్ర బాబు రానున్న వక్ఫ్ సవరణ బిల్లును కూటమి ప్రభుత్వం తప్పక వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు అల్లి పీరా, అధ్యక్షులు చాంద్ బాషా పాల్గొన్నారు .

బీసీలందరికీ సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలి

ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య డిమాండ్

విశాలాంధ్ర–అనంతపురం : బీసీ లందరికీ సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం జిల్లా చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో మంగళవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య నాయి బ్రాహ్మణ రజక గొర్ల మేకలపెంపక దారులు కమ్మరి కుమ్మరి, వడ్రంగి, స్వర్ణకార ఈత కార్మికులు, మత్స్యకారులు, మేదర చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ. బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన బీసీల అందరికీ సబ్సిడీ లోన్లు ఇవ్వాలని, రాజకీయ జోక్యం ఉండరాదని, వెబ్‌సైట్ ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం బీసీలకు వెంటనే రుణాల అందించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున బీసీ కార్పొరేషన్ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్లపోతలయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరికృష్ణ, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్య క్షుడు సి.నాగప్ప, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, నాయిబ్రాహ్మణ నాయకులు నారప్ప, ఆదినారా యణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

పామిడి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

విశాలాంధ్ర–పామిడి: ఎస్ఎఫ్ఎస్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ ఆర్డీవో ఎన్‌వి.రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్న ఎస్.ఎఫ్.ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడు తోందని, ఎన్నో సంవత్సరాల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా తల్లిదండ్రుల దగ్గర కూడా దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. మనం చూసుకుంటూ ఉంటే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు గుంతకల్, గుత్తి, చైతన్య, నారాయణ, భాష్యం, మాసినేని, మహర్షి, కృష్ణవేణి, విజ్ఞాన్, సక్సెస్ ప్లే స్కూల్, విజ్ఞాన జ్యోతి, ఇలా ఎన్నో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడు తున్నాయని, విద్యార్థుల జీవితాలను బలిచేయకుండా ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను అదేవిధంగా స్కూల్‌లపైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు శేక్షావలి, పట్టణ నాయకులు రాజు, పులి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని భగత్ సింగ్ నగర్, 30వ వార్డులో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు మంగళవారం కొత్తపల్లి మల్లికార్జున తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్, పదవ తరగతి మోడల్ పేపర్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు తన వద్దకు వచ్చి తమకు స్టడీ మెటీరియల్స్, మోడల్ పేపర్స్ కావాలని అడగగా తన వంతు సహాయంగా స్టడీ మెటీరియల్, మోడల్ పేపర్స్ పంపిణీ చేశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్డబ్ల్యూఓ శ్రీనివాస్ హెచ్డబ్ల్యూఓ రాధా పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లస్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలివ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–యాడికి (పెద్దవడుగూరు మండలం): పేద ప్రజలకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అన్నారు. మంగళశారం పెద్దవడుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కార్యదర్శి వెంకటరాముడు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. జాఫర్ మాట్లాడుతూ... విజయవాడలోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో 26 జిల్లాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య ఆఫీస్ బేరర్‌ల అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించబడిందన్నారు.. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటి పట్టాలు దరఖాస్తులు పూర్తి చేసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కరును కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ. ఏఐటీయూసీ మండల కార్యదర్శి హుస్సేన్ పీరా సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, సిపిఐ నాయకులు రంగనాయ కులు అల్లా బకాష్, శ్రీనివాసులు రెడ్డి రైతు సంఘం నియో జకవర్గ ఉపాధ్యక్షులు. ఆదినారాయణ యాదవ్, నాగేంద్ర, రామయ్య. ఓం రామయ్య ముత్యాల్ రెడ్డి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున

విశాలాంధ్ర–శింగనమల: నియోజకవర్గం పుట్లూరు మండలంలో ఉన్న సుబ్బరాయ సాగర్ డ్యాం కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని సిపిఐ ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం పుట్లూరు మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం కంటే మిన్నాగా ప్రతి రైతు కుటుంబానికి రూ.20వేలు పెట్టుబడి సహాయం కింద ఇస్తామని హామీ కాలయాపన చేయడం ఏమిటన్నారు. జిల్లాలో ఉన్న ప్రాజెక్టులతో పాటు పుట్లూరు మండలంలో ఉన్న ప్రాజెక్టులను కూడా నింపి చివరాయకట్టు వరకు సాగునీరు అందించాలని, జిల్లాలో జరుగుతున్న రైతు ఆత్మహత్య నివారణకు తక్షణచర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పప్పు శనగ పంటను నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, డిమాండ్ చేశారు. అనంతరం పుట్లూరు రైతు సంఘం మండల అధ్యక్షులుగా ఎస్.గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా సత్తార్, గోపాల్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా టీ బాల గుర్రయ్య ఉపాధ్యక్షులుగా చిన్ని కృష్ణుడు, ఎల్లుట్ల ఓబులయ్య, నాగయ్యలను సహాయ కార్యదర్శులుగా ఏ.చిన్న కుల్లాయప్ప, చంద్రశేఖర్ యాదవ్, తలారి ఓబులయ్య, మండల కమిటీ మెంబర్స్‌గా పూజారి కుల్లాయప్ప, బాల నరసింహుడు వీరయ్య అంకిరెడ్డి, ఓబుల్ రెడ్డి, అంజనకులయప్ప, వై కుళ్లాయప్ప, ఎస్ కుల్లాయప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.నారాయణస్వామి, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, వ్యవసాయ కార్మిక సంఘం శింగనమల నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్సీ వై. శివరామ రెడ్డి



విశాలాంధ్ర–ఉరవకొండ : ప్రముఖ వైద్యులు, పరిశోధకులు, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అధినేత డాక్టర్ దువ్వూరి నాగేశ్వర రెడ్డికి కేంద్ర ప్రభుత్వము పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిన విషయం తెలుసుకొని శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై.శివ రామ రెడ్డి మంగళవారం ఏ.ఐ.జి ఆసుపత్రి, హైదరాబాద్‌కు వెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ వైద్యరంగంలో డా. నాగేశ్వర రెడ్డి చేసిన సేవలను, పరిశోధనలను గుర్తించి ఆయనకు పద్మ విభూషణ్ అవార్డు రావటం చాలా ఆనందకరమని, తెలుగు వారికి గర్వకారణమని అన్నారు. జీర్ణ వ్యవస్థకు సంబంధించి వైద్య పరిశోధనలలో ప్రపంచంలోనే అగ్రగన్యుడుని, ప్రపంచ నలుమూలల నుండి జీర్ణవ్యవస్థకు సంబంధించిన వ్యాధులకు చికిత్స నిమిత్తము లక్షలాది మంది వ్యాధిగ్రస్తులు డాక్టర్ వద్దకు వస్తుంటారని, ముఖ్యంగా చిన్నపిల్లలో వస్తున్న మధుమేహ వ్యాది నివారణకు ఆయన పరిశోధించి కనిపెట్టిన మందు లక్షలాది చిన్నారులకు ప్రాణం పోసిందని కొనియాడారు. టైప్ టు డయాబెటిస్ పూర్తిగా అరికట్టేందుకు త్వరలోనే ఆ మం దును వినియోగంలోకి తెస్తారన్నారు. ఆయన సేవలకు భవిష్యత్తులో భారతరత్న అవార్డు దక్కాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–అనంతపురం క్రైం : అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మంగళవారం ఉదయం సచివాలయం, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదర్శనగర్‌లోని 46వ సచివాలయానికి వెళ్లగా అక్కడున్న సిబ్బంది అప్రమత్తమయ్యారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు.. ఎంతమంది ఇంకా విధులకు రాలేదన్న అంశాల గురించి తెలుసుకున్నారు. అలాగే కార్యాలయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు లేకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి ఏడెనిమిది నెలలవుతున్నా... ఇంకా ఎందుకు ఫోటోలు పెట్టలేదని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... నేను వచ్చినప్పుడు మీరు సమస్యలు చెప్పడం కాదని.. ముందే ఎందుకు ఇవి నా దృష్టికి తీసుకు రాలేదని మండిపడ్డారు. ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని.. వారికి అనునిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. కొంతమంది పిల్లలు హాజరు కాక పోవడంపై ఆయన ఆరా తీశారు. పిల్లలు ఎందుకు హాజరు కావడం లేదనే వివరాలను అంగన్వాడి టీచర్ను అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని.. చేతివాటం చూపెడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

ఉలవ పంట వాము దగ్ధం

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్ : పట్టణ సమీపంలోని బీటీపీ రోడ్డు మోడల్ లేఔట్‌లో నాయకులు పురుషోత్తం ఉలవ పంట వాము మంగళవారం ప్రమాదవశాత్తు అగ్నికి పూర్తిగా ఆహుతి అయ్యింది. రైతు మాట్లాడుతూ పది ఎకరాల పొలంలో ఉలవ పంటను సాగు చేసినట్లు తెలిపారు. కొన్ని రోజులు ముందు ఉలవ పంటను కోసి, గింజలు వేరుచేయు యంత్రం కొరకు వాము వేసినట్లు తెలిపారు. యంత్రం రెండు రోజులు తర్వాత వస్తుందని తెలుసుకుని మధ్యాహ్నం భోజనానికి వెళ్లగా అగ్ని ప్రమాదం జరిగి రూ.3, లక్షల నుండి రూ.4 లక్షలు వరకు వరకు నష్టపోయాడు.

నేత్రపర్వంగా లాలాలజపతి రాయ్ జయంతి

విశాలాంధ్ర–గుత్తి: పట్టణం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో మంగళవారం పెన్షనర్స్ అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్‌మోహన్ ఆధ్వర్యంలో నేత్ర పర్వంగా లాలాలజపతి రాయ్ 160వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ లాలా లజపతి రాయ్‌ని పంజాబ్ కేసరి అని పిలుచుకునే వారని, ఇతను పంజాబ్ నేషనల్ బ్యాంక్, లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీలు స్థాపకులు. లాల్(లాలా లజపతి రాయ్)బాల్ (బాలాగంగా ధర్ తిలక్)పాల్(బిపిన్ చంద్రపాల్) త్రయంలో లాల్-బాల్-పాల్‌లో ఒకరుగా ప్రసిద్ధ చెందారన్నారు లాహోర్లో పోలీసు సూపరింటెండెంట్, జేమ్స్‌స్కాట్ నిరసనకారులపై లాఠీ ఛార్జ్‌కి ఆదేశించి రాయ్‌పై వ్యక్తి గతంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన రాయ్ మరణించారు. ఈ ఘటనకు సాక్షి అయిన భగత్‌సింగ్‌రాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్ అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు, ఫక్రుద్దీన్, శామ్యూల్, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్: పట్టణ సమీపంలోని ఎంసీఏ లేఅవుట్ ప్రజలు వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ మంగళవారం ప్రధాన రహదారి అయిన కనేకల్ రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఎంసీఏ లేఔట్ వార్డు ప్రజల సమస్య లు తీర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు, మురుగునీటి కాలువలు, సిసి రోడ్లు, ముఖ్యంగా తాగునీరు అందించడంలో మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాళీ బిందువులతో ధర్నా నిర్వహిస్తూ తాగునీరు కల్పించాలని నినాదాలు చేశారు. మున్సిపల్ అధికారులు, సిఐ జయ నాయక్, ప్రజలకు నచ్చజెప్పి వార్డు ప్రజలను ధర్నా విరమించారు.

కంది కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో మంగళవారం కంది కొనుగోలు కేంద్రంలో నిబంధనలు కఠిన తరంగా ఉండటంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వర్షాధార పంట అయిన కంది ఈ ఖరీఫ్లో ఆశాజనకంగా దిగుబడి రావడంతో రైతుల్లో ఆనందం వెల్లు విరిసింది. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడంతో దళారుల బెడద తప్పిందని భావించారు. అయితే ఇక్కడ ప్రైవేట్ ఏజెన్సీకి కంది కొనుగోలు కేంద్రంలో బాధ్యతలు అప్పగించడంతో సవాలక్ష నిబంధనలు విధిస్తున్నారని రైతులు వాపోతున్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని రైతులు తీసుకువచ్చిన కందులను నిబంధనలు విధించకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశ్యారు. నిబంధనలను కఠినతరం చేస్తే ఒక కేజీ కూడా అమ్ముకోలేమని వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని మద్దతు ధరతో కంది కొనుగోలు చేయాలని, లేకుంటే ఆందోళన చేపడతానని రైతుల హెచ్చరించారు.

చిరుత సంచారంపై తనిఖీలు

విశాలాంధ్ర–యాడికి: మండల పరిధిలోని గుడిపాడు, వెంకటాంపల్లి ప్రధాన రహదారి సమీపంలోని కొండల్లో చిరుత సంచరిస్తోందన్న పుకార్లు షికార్లు చేయడంతో పోలీసులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. యాడికి సీఐ ఈరన్న అటవీ శాఖ సిబ్బంది, సమీపంలోని కొండల్లో మంగళవారం విస్తృతంగా తిరిగారు. రైతులు, గొర్రెల కాపరులు తదితరులను చిరుత సంచారంపై అధికారులు ఆరా తీశారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

ఇంటింటికి వెళ్లి ఆరోగ్యపరీక్షలు

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండలంలోని మడనహళ్లి గ్రామంలో మంగళవారం ప్రతి ఇంటింటికి వెళ్లి జ్వరం ఉండే వ్యక్తులను డాక్టర్ శ్రావణ్ కుమార్ పరీక్షించారు. ఇళ్లలో దోమల నివారణకై పైరిత్రం మందును పిచికారి చేయించారు. ఎంపీహెచ్వో రాజశేఖర్, సూపర్వైజర్ శాంతకుమారి, ఎంఎల్‌హెచ్‌పిఎస్ భువనేశ్వరి మరియు సుకన్య, ఏఎన్ఎం పార్వతి, ఆశా వర్కర్లు భాగ్యమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర–బెలుగుప్ప : స్థానిక మార్క్‌ఫెడ్ కేంద్రం వద్ద కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ పెద్దన్న, ఏవో పృథ్వి సాగర్ రైతులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.7550లతో రైతుల నుంచి కందులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 12 శాతం లోపు తేమ తప్పనిసరిగా ఉండాలని ధ్యానం సేకరణలో భాగంగా ఖర్చులు రైతులే భరించాలని సూచించారు. పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసి ఉండాలని, రైతు సేవ కేంద్రాల్లో వివరాలు నమోదు చేసిన రైతుల ధాన్యాన్ని కొనుగోలుకు అనుమతిస్తామని తెలిపారు,

జూనియర్ కళాశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వద్దు..

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామీణ ప్రాంతాల నుండి జూనియర్ కళాశాలకు వచ్చే పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం లేపాక్షి లోని జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి తాసిల్దార్ సౌజన్య లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో 180 మంది విద్యార్థులు ఉన్నారని వారు మధ్యాహ్నం భోజనం చేసి తిన్న ప్లేట్లను కడుక్కోవడానికి నీరు కూడా లేవన్నారు. బాలుర విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు లేక విద్యార్థులు కళాశాల ప్రాంగణం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి చోటు చేసుకుంటుంది అన్నారు. బైపిసి గ్రూప్ లో 60 మంది విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారని. ఫిజిక్స్ లెక్చరర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంటర్ మైన్ ఎగ్జామ్స్ కేవలం నెల సమయం మాత్రమే ఉందని. విద్యార్థులు ఫిజిక్స్ లెక్చరర్ లేకపోవడంతో ఆ పరీక్షలు గురువు లేని చదువు ఎలా వస్తుందని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ కోశాధికారి పవన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వసంత్ నితిన్ నాయకులు హరి, సంతోష్ గణేష్ దిలీప్ షాహిద్ అది త్రిదేవ్ మునవ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు..

లో ఓల్టేజీ సమస్య తీర్చాలని సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర - అగళి : బోర్ బావులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంపై రైతులు మంగళవారం మధూడి సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. గత నాలుగు రోజుల నుంచి బోర్ బావులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. గత ఖరీఫ్‌లో పెట్టిన పంటలు చేతికందక చితికి పోయామని కనీసం బోర్ బావుల కింద రబీలో అప్పు చేసి సాగు చేసిన పంటలనైనా కాపాడుకోని ఆర్థికంగా ఎదగుదాం అనుకొంటే విద్యుత్ సమస్య వెంటాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశ్యారు. తమకు 9 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు కలుగ జేసుకొని మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించి లో ఓల్టెజ్ సమస్య తీరచ్చుతామన్నారు.

పొగాకు నియంత్రణకై అవగాహన

విశాలాంధ్ర-కదిరి టౌన్: జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కదిరి ఆర్టీసీ బస్టాండ్ నుంచి గర్ల్స్ హై స్కూల్ వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పొగాకు పదార్థాలను వాడకం నిసిద్ధం మీద జిల్లా పొగాకు నియంత్రణ అధికారులు, విద్య శాఖ, పోలీస్ శాఖతో పాటు, ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా పొగాకు నియంత్రణ ఆఫీసర్ డాక్టర్ నివేదిత మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకు కనీసం 40 చలానాలు విధించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సమీప ప్రాంతాల్లో పొగాకు సంబంధించిన దుకాణాలను తొలగించాలన్నారు. కార్యాలయ ఆవరణలో బీడీలు, సిగరెట్, గుట్కా, పాన్ తదితర పదార్థా లను నిషేధిం చామన్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రా లను ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శించామన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేస్తే రూ.200లు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మరాదన్నారు. విద్యా సంస్థలకు సుమారు నూరు గజాలలోపు పొగాకు విక్రయాలు నిషేధమన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయా లను పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా పొగాకు పదార్థాలు అమ్ముతున్న షాపులకు, పబ్లిక్ స్మోకింగ్ చేస్తున్న వారికి జరిమానాలు వేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనురాధ, పొగాకు నియంత్రణ కార్యక్రమ సామాజిక కార్యకర్త శమంతకమణి, టీబీ యస్. టి. యస్. శ్రీనివాసులు, టిబిహెచ్ పద్మావతి, సీఓ వనజ పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి

ఆర్డీవో మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి అని ఆర్డీఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని నడిమి గడ్డిపల్లి లో గల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు హాజరు పట్టికను పరిశీలించిన తర్వాత, విద్యార్థుల హాజరు బాగున్నదా? రోజు విద్యార్థుల చదువు బోధన ఎలా ఉంది? అని ఇంచార్జ్ హెచ్ఎం. కళావతి ద్వారా ఆరా తీశారు. తదుపరి కొంతసేపు విద్యార్థులతో చదువు విషయంలో ముచ్చటిస్తూ పలు ప్రశ్నలను వేశారు. చదువుపై మరింత శ్రద్ధను కనపరచాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి ప్రభుత్వ పథకమైన భోజనం పథకంలో మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు విధిగా అందించాలని వారు హెడ్మాస్టర్ ను ఆదేశించారు. పాఠశాలలో పిల్లలను తమ పిల్లలగా చూసుకుంటూ చక్కటి ప్రేమతో పాటు చక్కటి విద్యను కూడా అందించాలని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు అడుగులు

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో పీవీఆర్ ఫంక్షన్ హాల్లో టీడీపీ పట్టణ ఆత్మీయ సమావేశంలో ఆయన ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడు నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో విజయం సాధించానని, భవిష్యత్తు లో టీడీపీ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని తెలిపారు. మెగా డీఎస్సీ,సామాజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పంపిణీ, ఉచిత ఇసుక వంటి హామీలు ఇప్పటికి అమలు చేసారని తెలిపారు. త్వరలో ఇల్లు లేని పేదవారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకవచ్చి వాటి పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పోస్టుల్లో సాముచిత స్థానం ఉంటుందన్నారు. పట్టణంలోని 36వార్డులకు సంభందించిన బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధైర్య పడద్దండి ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర బ్యూరో శ్రీ సత్యసాయి : అధైర్య పడద్దండి కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చాడు. ఇటీవల అనంతపురం నారాయణ కళాశాల భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న బత్తలపల్లికి చెందిన విద్యార్థి టి.చరణ్ కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. విద్యార్థి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు వెంకటనారాయణ, గోవిందమ్మతో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రమణ, సురేందర్ నాయుడు, తాళ్లూరి సతీష్, నెట్టెం అశోక్, బోయపాటి అప్పస్వామి, గడుపూటి బాబు, ఫైవ్‌స్టార్ బాబు, ధర్మవరం చిన్న యాదవ్, కుసుతూరు అశోక్, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లాలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని. డీఈవో కార్యాలయం ఏడి రామకృష్ణకు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, మంగళవారం సాయంకాలం వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం మున్సిపల్ పరిధిలోనే రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాలని. అలాగే ప్రస్తుతం బీఈడీ చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు టీచింగ్ ప్రాక్టీస్ కొరకు అనుమతి ఇవ్వాలని కోరారు. 2018 డీఎస్సీ ఉపాధ్యాయులు ఇంట్రక్షన్ ట్రైనింగ్ కు హాజరు అయినందుకు వారికి సంపాదిత సెలవులను మంజూరు చేయాలని ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న మోడల్ ప్రైమరీ పాఠశాలలో అన్నిటికీ పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలన్నారు. అన్ని మేనేజ్మెంట్లో వాయిదా పడిన ఇంగ్లీషు తెలుగు పోస్టులను పదోన్నతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, హిందూపురం అధ్యక్షులు షమీవుల్లా, ప్రధాన కార్యదర్శి రాము ,జిల్లా కౌన్సిలర్ వసీం, పుట్టపర్తి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, బుక్కపట్నం కౌన్సిల్ నెంబర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కక్ష్య సాధింపులు ఆపాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : కదిరి పట్టణానికి చెందిన బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్‌పై నమోదు చేసిన అక్రమ కేసును కొట్టివేసి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్,ఎస్సీ,ఎస్టీ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వి.రత్న ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెపి నారాయణస్వామి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కూడా దళితులపైనే అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపులు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కదిరిలో దళిత నాయకుడు గుడిసె దేవానంద్, షేక్ నస్రిన్ భాను లకు మధ్య ఓ స్థల వివాదం ఉందని ఈ విషయంలో పరస్పరం ఫిర్యాదులు చేయగా కదిరి సీఐ పూర్వాపరాలను పరిశీలించకుండానే,ముఖ్యంగా కోర్టులో కేసు నడుస్తుండగానే ఓ ప్రజాప్రతినిధి అండతో సివిల్ మేటర్‌లో తలదూర్చి దేవానంద్‌పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారని తెలిఆపరు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాట్లాడుతూ కదిరి సిఐ పై చర్యలు తీసుకొని, దేవానంద్ కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్పీను కోరారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులను నిర్దాక్షిణ్యంగా బలి తీసుకున్నారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం లోనూ దళితులపైనే అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడతారా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, జిల్లా అధ్యక్షుడు గంగాద్రి, యువసేన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ఆనంద్, నాయకులు శివశంకర్, రాజశేఖర్, విష్ణు, శాంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆర్ఐఓ సురేష్ బాబు తెలిపారు. మంగళ వారం పట్టణంలోని ప్రభుత్వ ఇంటర్ కళాశాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక రికార్డులను కూడా పరిశీలించారు. బాలికలు అందరూ కూడా ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వయంగా ఆర్ఐఓ తో పాటు కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి విద్యార్థినీలకు భోజనం వడ్డించారు.

జాతీయ స్థాయి కరాటేలో సత్తా

ధర్మవరం వాసి శిరిపి వెంకటేష్‌కి మూడో స్థానం

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయస్థాయి కరాటేలో ధర్మవరం పట్టణానికి చెందిన సిరిపి వెంకటేష్ మూడో స్థానం కైవసం చేసుకున్నారు. రెండవ ఆలిండియా ఓపెన్ క్యుకు సీన్ ఫుల్ కాంటాక్ట్ కరాటే ఛాంపియన్‌షిప్ ఈనెల 25 అండ్ 26వ తేదీలలో తమిళనాడు లోని సేలం జిల్లాలోని ఇడప్పడిలో నిర్వహించారు. శిరిపి వెంకటేష్ బ్లూ బెల్ట్‌లో 56 నుండి 62 వెయిట్ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కరాటే గురువు మాస్టర్ శివరామిరెడ్డి (బ్లాక్ బెల్ట్) మాట్లాడుతూ నా శిష్యుడు జాతీయ స్థాయిలో మూడవ స్థానం కైవసం చేసుకోవడం తనకెంతో సంతోషం గా ఉందని వారు తెలిపారు. కరాటేపై మక్కువ ఉన్న పిల్లలు సెల్ నెంబర్ 9494147584 సంప్రదించాలని తెలిపారు.

ఉత్తమ ఉద్యోగికి అవార్డు పట్ల సంతోషం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ప్రాజెక్ట్ ఆఫీసర్ పెనుబోలు విజయభాస్కర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డును 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల మంగళవారం సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాను మున్సిపాలిటీ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, ముమ్ముందు కూడా తాను మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూ, తోటి ఉద్యోగుల సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు.

దాతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కళాశాల అభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న చేనేత వ్యాపారి చట్టా వెంకటనారాయణ శశి దంపతులను ప్రిన్సిపాల్ లక్ష్మీ కాంత్ రెడ్డి, కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్, చైర్మన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కళాశాలలో నిర్వహించబడే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించేందుకు ఆర్థికంగా చేయూతనిస్తూ, మరోవైపు కళాశాలలో తరగతి గది నిర్మాణం డిస్కులు అందించాలని తెలిపారు. వీరి దాతృవము మరువలేనిదని తెలిపారు.

పట్టు చీరల విశిష్టతను చాటిన డిజైనర్ నాగరాజు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టుచీరల విశిష్టతలను తెలియజేయడానికి ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ జుజారు నాగరాజు సింగ్‌కు స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివరించడం జరిగిందని తెలిపారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ తనకు హ్యాండ్లూమ్ ఎంక్లేవ్ అనే కార్యక్రమం కింద ఆహ్వానం అందిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి కు ధర్మవరం పట్టుచీరల తయారీలో ఇప్పుడు వినియోగిస్తున్న సాంకేతిక పరికరాలు అయిన జాక్వర్డ్ లిఫ్టింగ్ మిషన్, కంప్యూటర్ ఎలక్ట్రానిక్ జాకార్డ్స్, మొదలగు అధునాతన పరికరాల గురించి వివరించినట్లు తెలిపారు. స్పందించిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలోనే పట్టు చీరలకు ప్రసిద్ధి ధర్మవరం కావడం పట్ల వారు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

29న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం లో ఈనెల 29న సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళ వారం ఎంపీడీవో సాయి మనోహర్ ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మండల సాయి అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు. అజెండా ప్రకారం 11 అంశాలపై చర్చిస్తామని రాబోవు వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి, వాటి సమస్య, నివారణపై ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తామని తెలిపారు.

అదృశ్యమైన బాలికల ఆచూకీ తెలపండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఓ ప్రైవేటు మహిళా డిగ్రీ కళాశాలలో కొన్ని రోజుల కిందట ప్రధమ బీకాం చదువుతున్న ముగ్గురు విద్యార్థినిలు అదృశ్యమయ్యారని, వారి ఆచూకీ కనిపెట్టాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ గౌడ్ అధికారులను కోరారు. ఈ ముగ్గురు విద్యార్థినీలు హాజరు వేపించుకొని కనిపించకుండా ఉండడం ఎలా జరిగిందని నిలదీశారు. కాలేజీ యాజమాన్యం విద్యార్థినీల పట్ల సరియైన శ్రద్ధ చూపటం లేదని, ఆ డిగ్రీ కళాశాలపై సంబంధిత వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీల తల్లిదండ్రులు ఎంతో భయాందోళనకు గురవుతున్నారని, విద్యార్థినీలు కనిపించేంతవరకు కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకుడు శుక్రుత్, ఉపేంద్ర, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు స్వామి, దినేష్, పవన్, చరణ్, భారత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని నాలుగవ వార్డ్ లోని పుల్లేరు రోడ్డులో కాపురం ఉంటున్న శ్యామల వివాహిత మహిళ కుటుంబ కలహాలతో పేను మందును సేవించిఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అయితే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

కూటమి నాయకులు వర్గపోరుతో కుంటుపడుతున్న అభివృద్ధి పనులు

- సిపిఐ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: కూటమి నాయకుల వల్ల అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, తదితర పోస్టులు నియమించడంలో నేటికీ జాప్యం జరుగుతోందా అని, ముఖ్యంగా ప్రజలకు నిత్యవసరాలు డీలర్ పోస్టులు నియామకంలో భాగంగా, మండలంలో 54 డీలర్ పోస్టులు ఉండగా, రెండు నెలల కిందట వరకు 30 డీలర్ పోస్టులు కూడా నియమించకపో వడంతో ప్రభుత్వ సిబ్బంది ద్వారానే, చౌక ధాన్యాలు పంపిణీ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, సకాలంలో డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు కాక మహిళలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్గ విభేదాలతో మరోవైపు కింది స్థాయి ప్రభుత్వ సిబ్బంది నుంచి మండల ఉన్నతాధికారుల వరకు ఆందోళన చెందుతున్నారు ఈ పరిస్థితుల్లో తమ విభాగాలకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని పిలవాలో ఎవరిని పిలవకూడదో తెలియక సతమతమవుతున్నట్లు తెలిసిందే . ఇప్పటికే ఒక మండలాధికారి దీర్ఘకాలిక సెలవులో వెళ్ళిపోయి తద్వారా వేరే ప్రాంతానికి బదిలీ చేయించుకోవడంతో మిగతా అధికారులు కూడా అదే ప్రయత్నంలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తక్షణమే స్పందించి మండలంలో నెలకొన్న విభేదాలకు స్వస్తి చెప్పి కలిసికట్టుగా మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-కొత్తచెరువు: పోరాటాలతోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని డీఈవో కృష్ణప్ప తెలిపారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెరిఫైయర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వర్తించేలా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు జయరాం, జిల్లా వృత్తి విద్యల అధికారి లాజర్, ఉద్యోగులు శ్యామ్ పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టి యువకుడు మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: ఉత్తరప్రదేశ్ కు చెందిన జిందు యాదవ్ కుమారుడు ఆనంద్ యాదవ్ (18) సమీప బంధువు పాలసముద్రం వద్ద గల నాసన్‌అకాడమీలో తన బంధువు రవిని చూడడానికి వచ్చి ద్విచక్ర వాహనంలో వెళుతూ డివైడర్‌ను ఢీకొట్టడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆనంద్ యాదవ్‌ను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి తండ్రి జిందూ యాదవ్ ఫిర్యాదు మేరకు సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాలు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అడవుల సంరక్షణపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ అధికారులు అడవుల వల్ల లాభనష్టాలు గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తీర్ణత సాధించిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్ సహకారంతో బుక్కపట్నం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి.ఎస్. యామని సరస్వతి బహుమతులు అందజేశారు, రామక్రిష్ణ కొండక మర్ల పారెస్ట్ బీట్ ఆఫీసర్, కె.రాహూల్ గంగిరెడ్డిపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-తనకల్లు : మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లోకేశ్వర్ రెడ్డి, ధర్మరాజు ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ అధికారి గణేష్‌రెడ్డి 456 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా 42 మంది పిల్లలకు దృష్టిలోపం ఉన్నదని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. కదిరి మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ మహబూబ్ బాషా సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

దీర్ఘకాలిక రోగుల పెన్షన్లు పరిశీలన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ధనియానిచెరువు ,నంబులపూలకుంట 1 2, పి..కొత్తపల్లి, పెడబల్లి గ్రామ సచివాలయ పరిధిలో దీర్ఘకాలిక రోగాల పెన్షన్ తీసుకుంటున్న 14 మంది పెన్షన్దారులను మంగళవారం ప్రత్యేక డాక్టర్ల బృందం డాక్టర్ ఇర్షాద్ అహ్మద్,అర్షాద్ సలీమ్ పరిశీలించారు. గ్రామంలో ఉదయం నుంచి పలు పనులు నిర్వహించిన దీర్ఘకాలిక పెన్షన్లదారులు,డాక్టర్లు తనిఖీకి వచ్చినప్పుడు ఆ వ్యక్తి మంచం నుండి లేవలేని పరిస్థితితో నటించారు. డాక్టర్లు ఆ వ్యక్తి పూర్వ వైద్య పరీక్షల నివేదికలు అడగగా చూపించలేకపోయారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ మాధవరెడ్డి,వెలుగు సిసి శ్రీనివాస రావు,ఏ ఎన్ ఎం శంకరమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచానికి పరిమితమైన బాధితుల పింఛన్ల వెరిఫికేషన్..

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : మండలంలో మంచానికే పరిమితమై రూ.15000 వేల పింఛను పొందుతున్న 39 మంది పెన్షన్లను ప్రత్యేక వైద్య బృందం వెరిఫికేషన్ చేసింది. ఇమ్రాన్ బాషా, రాఘవేంద్ర రాజు, ఎన్ఎస్ గేటు పి.హెచ్.సి డాక్టర్ రవి నాయక్‌ల వైద్యబృందం రోగి ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించారు. సదరం సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్య బిల్లులను తనిఖీ చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-రొళ్ల : ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీ సత్య త్రిపాఠి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమంతనపల్లి గ్రామంలో శ్రీమతి లక్ష్మమ్మ గారి పొలంలో సాగుచేసిన ఇన్పుట్, బిజామృతం, ఘనా జీవామృతం, ధ్రువ జీవామృతం, విత్తన గుడిగలు మొదలైన వాటిని టీం వారికి వివరించారు. లక్ష్మమ్మ ఒక్క తోటలో బొప్పాయి ఆకుకూరలు అలసందతో పాటు పి.ఎమ్.డి.ఎస్ వేసిన పంట అనుభవాలను చర్చించారు. వన్నార్లపల్లి గ్రామంలో నారాయణప్ప సాగుచేసిన మామిడి అరటి అనుమలు మిరప్ప కంది మొదలైన పంటలను పరిశీలించి పంట దిగుబడిని క్లుప్తంగా వివరించారు రసాయన పద్ధతిలో సాగు చేసిన పొలాన్ని చూసి వాటి వ్యత్యాసాన్ని వివరించారు.అదేవిధంగా అవనికుంట గ్రామంలో కృష్ణప్ప వర్షాధార వేరుశనగ పంటలో అనుమలు ఆముదాలు కంది పంటలను పరిశీలించారు. అదేవిధంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి, వివిధ సంఘాల సభ్యులతో మాట్లాడుతూ వారి అనుభవాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో న్యూయార్క్ ఇంగ్లాండ్ హైదరాబాద్ దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు జడ్.పి.ఎస్.ఎఫ్ సభ్యులు సీసీలు తదితరులు పాల్గొన్నారు..

సీఎంను కలిసిన ఆకుల ఉమేష్

విశాలాంధ్ర-చిలమత్తూర్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడ సెక్రటేరియట్‌లోని సీఎం క్యాంప్ ఆఫీసులో కలిసిన జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఆకుల ఉమేష్, ఈ నేపథ్యంలో హిందూపురం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 29, జనవరి 2025

దొంగలకు దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం పొట్టి పాడు గ్రామంలో వ్యవసాయ మోటార్లు చోరీచేసే ఇద్దరు దొంగలను గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మంగళ వారం మోటారు చోరీ చేస్తుండగా పట్టుకోబోయిన రైతు బైకును గుద్ది పరారవుతుండగా పట్టుకున్న రైతులు.. స్తంభానికి కట్టి దేహశుద్ధి చేశారు. అనంతరం దొంగలను పోలీసులకు అప్పగించారు.

వ్యాధి నిర్ధారణ పరీక్ష కిట్లను అమ్ముకుంటున్న టెక్నీషియన్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరైన లక్షలాది రూపాయల విలువ చేసే డెంగ్యూ ఎంఎస్1 కిట్లను మరియు ఆర్డిటి కిట్లను మలేరియా వ్యాధి నిర్ధారణ కోసం స్లైడ్స్ ను ల్యాబ్ కు పనికి వచ్చే ట్యూబులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ సాంబశివుడు ప్రైవేట్ ల్యాబ్ లకు అమ్ముకుంటున్నారని ఆయనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం వినియోగించాల్సిన పరీక్షలకు సంబంధించిన కిట్లను టెక్నీషియన్ సాంబశివుడు వాటిని అనంతపురంలోని అతను పనిచేస్తున్న ప్రైవేట్ నర్సింగ్ హోమ్లుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు.

కందిపంట విక్రయానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలంలో కందులు సాగుచేసిన రైతులు వాటి విక్రయానికి ప్రభుత్వ మద్దతుధర విక్రయానికి దరఖాస్తు చేసుకోవాలని బొమ్మనహాళ్ వ్యవసాయాధికారి సాయికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని నేమకల్లు, బొల్లనగుడ్డం, ఏళంజి, కురవల్లి, ఉంతకల్లు గ్రామాలలో 3128 ఎకరాలలో 1257 మంది రైతులు కందిపంటను సాగుచేశారని తెలిపారు. ప్రభుత్వం మద్దతుధర క్వింటాలు రూ.7,550తో కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిం చాల్సిన ఆసక్తిగల రైతులు రైతుసేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఎకరానికి మూడు క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ఏఓ అన్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంటనమోదు ఈకేవైసీ చేయించుకున్న రైతులే కందిపంట విక్రయానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మెరుగైన సేవలే లక్ష్యంగా అభివృద్ధి

విశాలాంధ్ర-పామిడి: సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నట్టు హాస్పిటల్ కమిటీ నెంబర్ చిలకల రాజగోపాల్ పేర్కొన్నారు. పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అభివృద్ధి కమిటీ నెంబర్ పూజారి లక్ష్మీదేవి పాల్గొన్నారు. వివిధ వైద్య సేవలు వివిధ అభివృద్ధి పనులను డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి పాత్రికేయులతో వివరించారు.అనంతరం హాస్పిటల్ కమిటీ నెంబర్ రాజగోపాల్ మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మరిన్ని సేవలు అందించేందుకు దాతలు తో సేకరించి అభివృద్ధి చేస్తానని తెలిపారు.

జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: విద్యార్థినీ విద్యార్థులు ప్రతి విషయం లోనూ జాగ్రత్తలు పాటించాలని పట్టణ సీఐ యువరాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ యువరాజు సైబర్ నేరగాళ్లు అధికమయ్యారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ, ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని తదితర అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు వాటి వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, అధ్యాపకులు జగన్నాథ్, జయలక్ష్మి, బాబు, బాపూజీ లింగమయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ద్విసభ్య కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండలం ఇల్లూరు గ్రామంలో నివాసముంటున్న జిల్లా వడ్డే సాధికార కమిటీ అధ్యక్షులు వడ్డే వన్నూర్ కాలికి గాయమై యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కన్వీనర్ జయరాం, పెనాకచర్ల నరసింహా రెడ్డి, ఇల్లూరు సుంకా, చితంబరప్ప , తదితరులు పాల్గొన్నారు.

మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-బెలుగుప్ప: మహిళలు మోసపోకుండా జాగృతం చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు రిసోర్స్ పర్సన్స్ అడ్వకేట్లు తెలిపారు బెలుగుప్ప రవితేజ మండల సమైక్య భవనంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన సదస్సులో రిసోర్స్ పర్సన్ అడ్వకేట్‌లు పార్థసారథి, దాదా కలందర్, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, ఏపిఎం సురేఖ, మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఉన్నత న్యాయ స్థానాల ఆదేశాల మేరకు మండలాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రత్యేకించి మహిళల గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల అపహరణ, యాసిడ్ దాడులు మానభంగాలు, జరగకుండా మహిళలు జాగ్రత్తగా ఉండేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు అవస్యకత అన్నారు. ప్రధానంగా మహిళల చట్టాలను గురించి వారు వివరించారు.మహిళ చైతన్యవంతురాలు అయినప్పుడే కుటుంబం, సమాజం సౌభాగ్యవంతంగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పామిడి: ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ 2 సత్యనారాయణ తెలిపారు. పామిడి పట్టణ పరిధిలోని ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు నుంచి అధికంగా ఫీజులు వసూలు చేసినట్టు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు ప్రైవేట్ విద్యాసంస్థలను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నోటీస్ బోర్డులో నిర్దేశించిన ఫీజుల వివరాలను తరగతుల వారీగా నోటీస్ బోర్డులో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించామన్నారు. పాఠశాల గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజులుకన్నా అధికంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆ పాఠశాల గుర్తింపును సైతం రద్దు చేస్తామని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలెవరూ పాఠశాల ఆవరణలో పుస్తకాలు, యూనిఫామ్లను విక్రయించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు.

ఫిబ్రవరి చివరి వరకు నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-జెఎన్టియుఏ : పీఏబీఆర్ కుడి కాలువ నీటిని ఫిబ్రవరి చివరి వరకు విడుదల చేయాలని హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్ ను అనంతపురం జిల్లా పండ్ల తోట్ల సంఘం అధ్యక్షుడు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం. అనంత రాముడు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. బత్తలపల్లి మండలంలోని నార్సింపల్లి, బత్తలపల్లి, రాఘవంపల్లి చెరువులకు నీరు రాలేదని.. గడువును పొడిగించి.. నీటిని వదలాలని కోరారు. అన్నదాతల సంకల్పానికి నీటి ప్రవాహం తోడవుతేనే.. పంట పొలాలు సస్యశ్యామలంగా నిలుస్తాయి అన్నారు. మురళీమోహన్ చౌదరి,జి. ప్రసాద్, ఎన్ గోవిందు, వెంకటేశ్వర్ చౌదరి,చల్లా రామాంజనే యులు, రంగాచారి పాల్గొన్నారు.

కందులు కొనుగోళ్లపై మంత్రి స్పందించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: కందుల కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం విధించిన నిబంధనలను సడలించి కందుల కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సాధించాలని. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ తెలిపారు. మంగళవారం ఉరవకొండ మార్కెట్ యార్డ్ లో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కందుల కొనుగోళ్లపై ప్రభుత్వం విధించిన నిబంధనల వల్ల ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేక పోయిందన్నారు. తేమశాతం 12 లోపే ఉండాలని అలాగే ఒక రైతు నుంచి ఎకరాకు మూడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధనలు ఉండడంవల్ల కొనుగోలు ప్రక్రియ ఆగిపోయింది అన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, తాను కేంద్రంతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారని రైతుల నుంచి ఎంత కొనుగోలు చేశారో మంత్రి చెప్పాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గం తో పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కంది దిగుబడి వచ్చిందని ఇప్పటికే 80 శాతం మంది రైతులు దళారులకు వ్యాపారులకు అమ్ముకున్నారని మిగిలిన కందులను కూడా ప్రభుత్వం కొనుగోలు చెయ్యకుండా నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. జిల్లాలో అత్యధిక శాతం మంది కౌలు రైతులు ఉన్నారని వారి వద్ద నుంచి కూడా కందులు కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు పెంచి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ కందులు కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సంఘం జిల్లా నాయకులు బాల రంగయ్య, నాయకులు మధుసూదనాయుడు రంగారెడ్డి సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర -రాయదుర్గం: ఇళ్లు లేని నిరుపేదలందరికీ సొంత ఇళ్లు నిర్మించాలన్న సంకల్పంతో ప్రభుత్వం అమలు చేసిన లేఔట్‌ల ఇళ్ల నిర్మాణాల రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతం మల్లాపురం లేఔట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలు కేటాయించారు. అప్పట్లో పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో స్థలాలు ఖాళీగా మిగిలిపోయాయి. దీన్నే ఆసరాగా చేసుకొని ప్రస్తుత వైయస్సార్ పార్టీ మరియు టీడీపీ నాయకులు భూ కబ్జాదారులుగా మారుతూ ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపార కార్యకలాపాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారని బహుజన సమాజ్వార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మండిపడ్డారు. రాయదుర్గం పట్టణంలోని మల్లాపురం లేఅవుట్ ను పార్టీ కార్యకర్తలతో కలిసి పరిశీలించారు అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వకుండా ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా చేస్తూ సొమ్ము చేసుకోవడం పై మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కౌన్సిలర్ గా కొనసాగిన కొంతమంది కౌన్సిలర్లు ప్రస్తుత వైఎస్ఆర్సిపి పార్టీలో కౌన్సిలర్ గా కొనసాగుతూ కొంతమంది టీడీపీ నాయకులు ఇంటి స్థలాలను వందలాది ప్లాట్లను అక్రమంగా అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ గా మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించకపోతే భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలతో కలిసి ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఉలిగప్ప, రామాంజినేయులు, జయచంద్ర, గంగాధర, తిప్పేస్వామి,. ఉలిగప్ప, రాజు హేమంత్ తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సమస్యపై స్థానిక తాసిల్దార్ నాగరాజు ఫోన్ చేయగా తాను మీటింగ్లో ఉన్నట్లు నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీలోగా కమిటీలు ఏర్పాటుచేసి భూ కబ్జాలకు గుర్తించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు బాధ్యత వహిస్తానంటూ రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు.

ఉత్తమ పాత్రికేయుడికి సన్మానం

విశాలాంధ్ర - హిందూపురం : పాత్రికేయులు తమ వృత్తిలో గుర్తింపు పొందాలంటే ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించి, వివిధ సమస్యలను పరిశీలాత్మకల ద్వారా వెలుగులోకి తీసుకుని రావాలని సీనియర్ పాత్రికేయులు, పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నా రు. ఇటీవల ప్రజాశక్తి సీనియర్ పాత్రియులు షబ్బీర్కు సంస్థ రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాత్రికేయుడిగా ఎంపిక చేసి బొమ్మరెడ్డి అవార్డును అందించి సత్కరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్‌లో షబ్బీర్‌కు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ముఖ్య అధిరులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, సీనియర్ నాయకులు వెట్టప్ప, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ఆయూబ్ ఖాన్,దుర్గా నవీన్, అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజినేయులు, సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, సుధాకర్, ఫణి, చంద్ర శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. అదే విధంగా పలువురు రాజకీయ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు షబ్బీర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అంజీనమూర్తి, రమేష్, లక్ష్మి రెడ్డి, అల్లి పీరా, ప్రకాష్, చరణ్, పదీప్, జబివుల్లా, జనార్దన్, మాళప్ప, దాసప్ప, గిరి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దాసరపల్లిలో మెగా వైద్య శిబిరం



విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధి లోని కరికెర,దాసరపల్లి గ్రామాలలో ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ జయశ్రీ పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరికెర,దాసరపల్లి గ్రామాలలో పశుఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొత్తం 4885 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశామని, అలాగే 46 దూడలకు నట్టాల నివారణ మందులు పంపిణీ చేసి 22 పాడి ఆవులు,గేదెలకు సంబంధించి గర్భకోశ వ్యాధుల ధ్రువీకరణ చేసి వైద్యం అందించామని,15 ఆవులు,గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన పోషణకు సంబంధించిన సలహాలు, సూచనలను రైతులకు తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు ఆరోగ్య సిబ్బంది తెదేపా రవి శంకర్ స్వామి తదితర పాడిరైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి

విశాలాంధ్ర-తనకల్లు : మండల పరిధిలోని గెమే నాయక్ తండా పంచాయితీ మొగలి చెట్ల తండా లో ఉండే భూక్య తులిసమ్మ కి అనారోగ్య కారణాలతో ప్రైవేట్ హస్పెటల్ లో చేరి వైద్యం చేయించు కుంది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోగా వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ.37,378 రూపాయలు మంజూరు చేయించారు. ఈ చెక్కును సర్పంచ్ మూడే కాంతమ్మ మరియు మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు చేతుల మీదుగా వారి బంధువులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మూడే ఉత్తన్న నాయక్, మాజీ ఎంపిటిసి మూడే శ్రీరాములు నాయక్, భూక్య జయకుమార్ నాయక్(బాబు),బూత్ కన్వీనర్ మూడే బాలాజీ నాయక్, మండల సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు జయకుమార్ నాయక్, మహేష్ నాయక్, సోమశేఖర్ నాయక్ ,రమేష్ నాయక్, రంజిత్ నాయక్, భూక్య నరేంద్ర నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాలసముద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పాలసముద్రం గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు, ఇందులో భాగంగా కంది మరియు రాగి పంట సస్యరక్షణ గురించి వ్యవసాయ అధికారి మునికృష్ణ రైతులకు వివరించారు,రాగి పంటను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వం వారు ప్రకటించిన కనిస మద్దతు ధర ఒక క్వింటాల్ కు రూ.4290/- అని పాల్గొన్న రైతులకి తెలియజేస్తూ రాగి పంటను ఇంకా ఎక్కువ విస్తీర్ణం లో సాగుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏస్ కే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని మంగళమడక గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త హరి రెండు రోజుల క్రితం మృతి చెందగా నేడు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికీ ఆర్థిక సహాయం అందచేశారు . అనంతరం టీడీపీ పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసానిచ్చిన యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చింతలపల్లి మహేష్, కమ తం కాటమయ్య, మండల నాయకులు రమేష్ బాబు తుమ్మల మనోహర్, కర్ణం ప్రభాకర్ కోట్ల బాబి, తుమ్మల సూరి,వాటర్ ఆనంద్, చిన్నగాని నరసింహ యాదవ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- ఉరవకొండ : పశువైద్య కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. మంగళవారం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్ మస్తాన్వలి, నాగరాజు,నారాయణ నాయక్, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, కామాటం శ్రీనివాసులు, లింగమూర్తి, అనంతయ్య, కేదార్నాథ్, ఈశ్వరయ్య గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

బంగారు షాపు యజమానులతో సీఐ సమావేశం

విశాలాంధ్ర-యాడికి: స్థానిక కొత్త పోలీస్ స్టేషన్‌లో బంగారు అంగళ్ళ యజమానులతో సీఐ ఈరన్న మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఐ ఈరన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే తమ విలువైన వస్తువులు రక్షించుకున్న వారు అవుతారన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు పై అంగళ్ళ యజమానులు సైతం సీఐ సలహాలు, సూచనలు మంచివే అని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ఈరన్న, ఎస్సై రమణయ్య, బంగారు షాపు యజమానులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు తీసుకెళ్లండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: 2024 ఏప్రిల్ నెలలో టెక్నికల్ కోర్సుకు సంబంధించిన లోయర్ హైయర్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వారి యొక్క మాస్కార్డులను డీఈవో కార్యాలయానికి వచ్చి తీసుకువెళ్లాలని డీఈవో కృష్ణప్ప తెలిపారు. సర్టిఫికెట్ కోర్సులైన డ్రాయింగ్ టైలరింగ్ ఎంబ్రాయిడింగ్, వీటిలో ఉత్తీర్ణత సాధించిన వారు వారి యొక్క హాల్ టికెట్ను తీసుకువచ్చి ఈ సర్టిఫికెట్లను తీసుకెళ్లాలని ఆయన కోరారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిగ్రీ కళాశాలలోని కియా గ్రంథాలయ సంస్థ చుట్టుపక్కల పిచ్చి మొక్కలు గడ్డి ఉండడంతో వాటిని తొలగించి శ్రమదానం చేసి సేవా మార్గంలో పనిచేయుటకు విద్యార్థులు ముందుకు వస్తున్నారు, వారి యొక్క శ్రమదానాన్ని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవ రావు విద్యార్థులను అభినందించారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన డీసీవో

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి వద్దగల బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం డిసిఒ జయలక్ష్మి ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు అనంతరం విద్యా సంవత్సరం విద్యార్థుల యొక్క ప్రగతి పురోగతి పదవ తరగతి ఉత్తీర్ణత పై ప్రత్యేక దృష్టి సాధించాలని స్టడీ అవర్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని రామస్వామి గుడి వద్ద సమావేశం ఏర్పడి మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఎంపిక చేసుకున్నారు. అధ్యక్షులుగా రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా వెంకటేశులు, కార్యదర్శిగా ఆంజనేయులు, ప్రభాకర్, కోశాధికారిగా ఆంజనేయులు, సలహాదారులుగా వెంకటరాముడు, ఎంసీ భావన్న, ఆంజనేయులు లక్ష్మయ్య తదితరులు ఎంపికయ్యారు, ఎంపికైన వారిని నాయి బ్రాహ్మణులు పూలమాలతో ఘనంగా సత్కరించారు.వారికి అభినందనలు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నూతన కమిటీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మరింత బాధ్యతలు పెరిగాయని నాయి బ్రాహ్మణుల సేవా సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తామని వారు తెలిపారు.

ప్రజలకు న్యాయం చేకూర్చుతాం..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: చట్టం ప్రకారం గ్రామ ప్రజలకు అన్ని విధాల న్యాయమును చేకూర్చుతామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు రాఘవంపల్లి లో రస్తా వివాదంపై ఇటీవల ధర్మవరం ఆర్డిఓ కార్యాలయమునకు కలెక్టర్ వచ్చినప్పుడు బాధితులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు మేరకు విచారణ జరపాలన్న కలెక్టర్ ఆదేశాలకు ప్రస్తావివాదంపై విచారణ చేపట్టారు. అనంతరం ముదిగుబ్బ సీఐ, ముదిగుబ్బ తాసిల్దార్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రస్తా వివాదాన్ని పూర్తిగా తెలిపి ఆ తగాదాను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులను ఒప్పించి ఈ సమస్య పరిష్కారం కావడం పట్ల ఆర్డిఓ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరలా ఏదైనా గొడవలకు దిగితే బైండోవర్ చేస్తామని వారు హెచ్చరించారు. చట్టం ప్రకారమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు చారిత్రాత్మకం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మండలానికి చెందిన దళిత నాయకులు ఎల్.కె.నరసింహులు సీనియర్ జర్నలిస్ట్ బి.హెచ్.రాయుడు, శంకరగల్లు, రాయుడు, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, గుడ్డదహళ్లి మూర్తి, గుడిబండ దళిత నాయకుడు మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో పని చేయండి

విశాలాంధ్ర-రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం దేశవ్యాప్తంగాసిద్ధాంతాలతో క్రియాశీలకంగా పనిచేస్తున్న బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో నూతన కమిటీ నియమించారు. నియోజకవర్గంలోని, గుమ్మగట్ట, రాయదుర్గం, హీరే హాల్, మండలాల్లో నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజా సమస్యలు, గుర్తించి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిందని సూచించారు. రాయదుర్గం కన్వీనర్ వీ కృష్ణ, నియోజకవర్గపు అధ్యక్షులు జయచంద్ర, ప్రధాన కార్యదర్శి జి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు డి గంగాధర, డి హీరేహాల్ మండల కార్యదర్శి హరిజన తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు హెచ్ ఉల్లిగప్ప, ఉపాధ్యక్షులు జి రాజు, కోశాధికారి ఏం.హేమంత్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వీరిని ఎంపిక చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు వెల్లడించారు.

28 మందికి ఉద్యోగాలు



విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 28 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆశ్రఫ్ అలీ తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమానికి మూడు కంపెనీలు ప్రతినిధులు వచ్చారని ఇంటర్వ్యూలకు 60 మంది హాజరు కాగా 28 మందిని ఎంపిక చేసినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హోలీ హుస్సేన్, నరసింహారెడ్డి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

గోకులం షెడ్లు నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర - రాప్తాడు : జాతీయ ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లను నాణ్యతగా నిర్మించాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి సూచించారు. భోగినేపల్లి, పాలచర్ల గ్రామాల్లో నిర్మిస్తున్న గొర్రెల షెడ్డు, గోకులం షెడ్లను అదేవిధంగా భోగినేపల్లి గ్రామ పంచాయితీలో చెత్తతో సంపద సృష్టి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం భోగినేపల్లి గ్రామ సచివాలయ సిబ్బందితో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న సర్వేల గురించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో భోగినేపల్లి సర్పంచ్ బండి ఉజ్జినప్ప, నాగప్ప, నారాయణ, పాలచర్ల రాము, ఎర్రిస్వామి, ఏపీఓ సావిత్రి, కార్యక్రమంలో భాగంగా ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, పంచాయితీ కార్యదర్శులు దివాకర్, కరుణాకర్, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు కరే ప్రసాద్, కె.పవన్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఏపీడీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుడబండ: 76వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో మడకశిర నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపీడి లక్ష్మీనారాయణ గుడిబండ ఎన్ఆర్జిఎస్ కంప్యూటర్ ఆపరేటర్ హనుమంతరాయప్ప,జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ ఏపీవో భార్గవి టెక్నికల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధిహామీ సిబ్బంది ఏపీడి లక్ష్మీనారాయణ,కంప్యూటర్ ఆపరేటర్ హనుమంత రాయప్పలను ఘనంగా సన్మానించారు.అనంతరం అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ నేటి నుంచి తమపై విధి నిర్వహణపై మరింత బాధ్యత పెరిగిందని వారు తెలిపారు.

రహదారి భద్రతే జీవితానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-కదిరి టౌన్ : రహదారి భద్రతే జీవితానికి శ్రీరామరక్ష అని కదిరి ఆర్.టీ.ఓ శ్రీనివాసులు పేర్కొన్నారు.



జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో మంగళవారం హరీష్ స్కూల్స్ కరస్పాండెంట్ యం. యస్. కిరణ్ అధ్యక్షతన విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్.టీ.ఓ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని సూచించారు. అనంతరం హరీష్ స్కూల్స్ కరస్పాండెంట్ యం. యస్. కిరణ్ వారికి పూలమాలలు వేసి దుస్సాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎం.వి.ఐ రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.